క్లుప్తంగా

రామలింగేశ్వరున్ని దర్శించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే

శెట్టూరు: యాటకల్లు గ్రామంలోని కుణే రామ లింగేశ్వరస్వామిని ఎంపీ అంబికా లక్ష్మీనారా యణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు బుధవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం వారికి స్వామి తీర్థప్రసాదాలు అం దజేశారు. అనంతరం దేవాలయానికి చెందిన ఏడు శౌరీల అన్నదమ్ములు ఎమ్మెల్యే, ఎంపీ లను ఘనంగా సన్మానించారు. దేవాలయానికి చెందిన కళ్యాణమండపం నిర్మాణానికి అవసర మైన నిధుల మంజూరుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో అదే గ్రామానికి చెందిన గొల్ల కాడప్ప విజయవాడ వరద బాధితులకు తన వంతుగా రూ. 10 వేల ఆర్థికసాయాన్ని ఎమ్మెల్యే చేతికి అందజేశారు.

రెవెన్యూ సిబ్బంది బాధ్యతల స్వీకరణ


నాగేష్ బాబు, ఆర్ఐ

కూడేరు: మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ)గా నాగేష్ బాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన బెళుగుప్ప మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ప్రసన్న కుమార్ పెద్దపప్పూరు మండలానికి బదిలీపై వెళ్లారు. అలాగే హౌసింగ్ ఏఈగా హనుమప్ప బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇంత వరకు ఉరవకొండ ఇన్‌చార్జ్ డీఈఈగా పని చేశారు. ఇక్కడ ఏఈగా పని చేసిన శేఖర్ విడపనకల్లు మండలానికి బదిలీపై వెళ్లారు. మండల పరిధిలోని ఇప్పేరు వీఆర్‌ఓగా ఇమ్రాన్, కమ్మూరు వీఆర్‌ఓగా రామకృష్ణ బాధ్యతలు చేప ట్టారు. ఆయా రెవెన్యూ గ్రామాల వీఆర్‌ఓలు ఇతర మండలాలకు బదిలీపై వెళ్లారు.

పంటలపై అవగాహన

బ్రహ్మసముద్రం: మండల పరిధిలోని పడమటి కోడిపల్లి, ఎరడికెర గ్రామాల్లో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహిం చారు. మండల వ్యవసాయ అధికారి సరిత మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో రైతులకు అవసర మైన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక పంటల సాగు పద్ధతులను తెలియ జేశారు. అదేవిధంగా కందిపంటలో శనగపచ్చ పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

పంట మార్పిడితో అధిక దిగుబడులు


సాగుపై అవగాహన కల్పిస్తున్న ఏఓ

కూడేరు: పంట మార్పిడితో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి విజయ కుమార్ తెలిపారు. బుధవారం కడదర కుండ, కూడేరు గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలు స్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏఓ మాట్లాడుతూ.. ఎప్పుడు ఒకే రకం పంటలు సాగు చేస్తే భూమిలో సారమంతా తగ్గి పోతుందన్నారు. అనంతరం వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు వారి శాఖల్లోని పథకాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితమ్మ, ఏఓ విజయ కుమార్, ఏఈఓ శైలజ, ఎంపీఈఓ యాస్మిన్ , వీహెచ్ఏ సాజియా, వీఏహెచ్ఏ భవాని పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చేస్తే చర్యలు

అనతపురం రూరల్: లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తప్పవని అనంతపురం ఆర్డీఓ వసం తబాబు స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులను హెచ్చరించారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయం లో గర్భస్థ, పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై డివిజనల్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. గర్భస్థ పిం డ, లింగ నిర్ధారణ చట్టంపై గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆశావర్కర్లు, ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బందిపై ఉందన్నారు. ఆడ, మగ సమానమేనన్న అంశా లను ప్రజలకు వివరించాలన్నారు. ఆడ పిల్లల ప్రాముఖ్యత గురించి యువతీ, యువకులు, గర్భిణులకు తెలియజేయాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పేదల జేబులు ఖాళీ !



- ఐదు నెలల్లో 10 పథకాలకు బాబు సర్కార్ ఎగనామం
- 4,21,373 మంది లబ్ధిదారులకు రూ.477.68 కోట్ల నష్టం
- నేటికీ ఒక్క పథకం కింద కూడా మంజూరు కాని నిధులు
- వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రతినెలా ఏదో ఒక రూపంలో ఖాతాలకు డబ్బులు
- జగన్ పాలనను గుర్తుచేసుకుంటున్న లబ్ధిదారులు

రాయదుర్గం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఆర్థిక కష్టాలు మొదలయ్యాయి. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టి వందరోజులు దాటినా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీ (సూపర్ సిక్స్) పథకాలు ఒక్క అంగుళం కూడా ముందుకు కదల్లేదు. పింఛన్ మినహా మిగిలిన అన్నదాత సుఖీభవ, రైతుకు ఏట రూ.20 వేలు పెట్టుబడి సాయం, ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికీ రూ.15 వేలు 'తల్లికి వందనం', నిరుద్యోగులకు రూ.3 వేల భృతి, ప్రతి మహిళకు రూ.1500 , ఉచిత బస్సు ప్రయాణం ప్రలజకు కల గానే మిగిలాయి.

జగనన్న పాలనలో..

జగనన్న పాలన ఉండిఉంటే పేదల ఖజానా గలగల లాడేది. కరోనా లాంటి విపత్తు ఎదురొడ్డి నిలిచినా ఇచ్చిన వాగ్దానం మేరకు క్యాలెండర్ పద్ధతిలో బటన్ నొక్కి సామాన్యుల బ్యాంకు ఖాతాలకు సంక్షేమ పథకాల డబ్బు జమచేసేవారు. రాయదుర్గం, కళ్యా ణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో ప్రతియేటా ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకూ 4,21,373 మందికి వివిధ పథకాల కింద రూ.477.68 కోట్లు జమ అయ్యేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావ డంతో ఇంతపెద్ద మొత్తం సాయం కోల్పోవాల్సి వచ్చింది. దాంతో పేద కుటుంబాలన్నీ ఆర్థిక కష్టాల్లో చిక్కుకున్నాయి.

వైఎస్ జగన్ హయాంలో లబ్ధి ఇలా..



ఏప్రిల్ నెలలో: వసతి దీవెన

నియోజకవర్గం	లబ్ధిదారులు	మొత్తం (రూ.కోట్లలో)
రాయదుర్గం	3,742	రూ.3.42
కళ్యాణదుర్గం	22,543	రూ.21.24
ఉరవకొండ	4,383	రూ.3.93
మొత్తం	30,668	రూ.28.59

మే నెలలో: రైతు భరోసా

రాయదుర్గం	45,789	రూ.52.28
కళ్యాణదుర్గం	54,944	రూ.62.47
ఉరవకొండ	51,499	రూ.58.53
మొత్తం	1,52,232	రూ.173.28

ఉచిత పంటల బీమా

రాయదుర్గం	26,807	రూ.36.24
కళ్యాణదుర్గం	47,771	రూ.43.64
ఉరవకొండ	15,843	రూ.26.02
మొత్తం	90,421	రూ.105.9

విద్యాదీవెన ..

రాయదుర్గం	3981	రూ.7.81
కళ్యాణదుర్గం	4964	రూ.8.95
ఉరవకొండ	4518	రూ.11.01
మొత్తం	13463	రూ.27.77

జూన్ నెలలో: అమ్మఒడి

రాయదుర్గం	34,396	రూ.44.71
కళ్యాణదుర్గం	27,570	రూ.35.84
ఉరవకొండ	25,572	రూ.33.24
మొత్తం	87,538	రూ.113.79

జూలై నెలలో: నేతన్న నేస్తం

రాయదుర్గం	376	రూ.0.90
కళ్యాణదుర్గం	487	రూ.1.17
ఉరవకొండ	1127	రూ.2.70
మొత్తం	1990	రూ.4.77

జగనన్నతోడు...

రాయదుర్గం	4,920	రూ.5.25
కళ్యాణదుర్గం	3,984	రూ.4.26
ఉరవకొండ	4,412	రూ.4.72
మొత్తం	13,316	రూ.14.23

రైతులకు సున్నా వడ్డీ

రాయదుర్గం	11,779	రూ.2.53
కళ్యాణదుర్గం	9600	రూ.2.08
ఉరవకొండ	7,852	రూ.1.63
మొత్తం	29,231	రూ.6.24

ఆగస్టు నెలలో: కాపు నేస్తం

రాయదుర్గం	306	రూ.0.46
కళ్యాణదుర్గం	464	రూ.0.70
ఉరవకొండ	321	రూ.0.48
మొత్తం	1091	రూ.1.68

వాహన మిత్ర ..

రాయదుర్గం	345	రూ.0.35
కళ్యాణదుర్గం	305	రూ.0.31
ఉరవకొండ	773	రూ.0.77
మొత్తం	1423	రూ.1.43

వందరోజుల పాలన అధ్వానం



చంద్రబాబు వంద రోజుల పాలన అధ్వానంగా ఉంది. అధికారం చేపట్టగానే అమ ల్లోకి తెస్తామన్నా ఆరు గ్యారెంటీ పథకాలు పత్తా లేకుండా పోయాయి. పెన్షన్ సొమ్ము రూ.3 నుంచి రూ.4 వేలకు పెంచడం మినహా మిగిలిన పథకాలపై ఊసె త్తడం లేదు. ప్రజలు వాటి కోసం ఎదురుచూస్తున్నారు. ఏరుదాటక తెప్పతగలేసే రకం చంద్రబాబుది. అదే వైఎస్ జగన్ సీఎంగా ఉండివుంటే ప్రతినెలా ఏదో ఒక రూపంలో ప్రజల ఖాతాలకు డబ్బు మళ్లించి ఉండేవారు. అందుకే ప్రజలు ఆ నాటి పాలన తలస్తూ బాధపడుతున్నారు.
– మెట్టు గోవిందరెడ్డి, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, రాయదుర్గం

హామీలు అమలు చేయాలి



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలి. తల్లికి వందనం, రైతులకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి, ప్రతి మహిళకు నెలకు రూ.1500, ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ సిలిండర్ల కోసం అందరం ఎదురుచూస్తున్నాం. అయితే ఇంత వరకూ ఏ ఒక్క హామీ అమలు చేయకపోవడం దారుణం. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ప్రతి నెలా ఏదో ఒక పథకం కింద ఖాతాలకు డబ్బులు జమ అయ్యేవి. ఇప్పుడా పరిస్థితి లేదు.
– అరవ శివప్ప, రాయదుర్గం

నేడు మాజీ ఎంపీ తలారి రంగయ్య పర్యటన


తలారి రంగయ్య, మాజీ ఎంపీ

కళ్యాణదుర్గం: మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య గురువారం కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని శెట్టూరు, కంబదూరు మండలాల్లో పర్యటిం చనున్నారు. సాయంత్రం 4 గంటలకు శెట్టూరు మండలం యర్రబోరేపల్లిలో టీడీపీ దాడిలో గాయపడిన హరిజన మహేష్ కుటుంబాన్ని పరామర్శించనున్నారు. 5 గంటలకు కంబదూరు మండలం చెర్లోపల్లిలో అనారోగ్యంతో మరణించిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త నెట్టికల్లప్ప కుటుంబాన్ని పరామర్శించనున్నారు.

పేదల అభ్యున్నతే ఆర్డీటీ లక్ష్యం


ఆర్డీటీ గృహాలను ప్రారంభిస్తున్న స్పెయిన్ బృందం సభ్యులు

కంబదూరు: పేదల అభ్యున్నతే ఆర్డీటీ లక్ష్యమని రీజ నల్ డైరెక్టర్లు రాజశేఖర్‌రెడ్డి, సుబ్బారావు తెలిపారు. అండేపల్లిలో 43 మంది నిరుపేదలకు ఆర్డీటీ నిర్మిం చిన నూతన పక్కా గృహాలను బుధవారం స్పెయిన్ బృందం సభ్యులు, ఆర్డీటీ ప్రతినిధులు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సహాయం చేయడం తాము అదృష్టంగా భావిస్తు న్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏటీఎల్ నారాయ ణస్వామి, సీఓలు పుల్లమ్మ, భాగ్యనందస్వామి, రవి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి


శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఎంపీపీ తిమ్మరాజమ్మ

కంబదూరు: గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఉప సర్పంచ్, వార్డుమెంబర్లు భాగస్వాములు కావాలని ఎంపీపీ తిమ్మరాజమ్మ, ఏఓ తిప్పయ్య, ఈఓపీఆర్డీ గూడెన్న సూచించారు. బుధవారం మండల పరి షత్ సమావేశ భవనంలో గ్రామ పంచాయతీ పరిపాలనపై ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు.

లింగనిర్ధారణ నేరం


మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఆర్డీఓ వినూత్న

కళ్యాణదుర్గం రూరల్ : గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని ఇన్‌చార్జ్ ఆర్డీఓ వినూత్న అన్నారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయం లో లింగ నిర్ధారణ నిరోధక చట్టం అమలుపై డివి జన్ స్థాయి వైద్యులతో సమీక్ష నిర్వహించారు. చట్టం అమలు కోసం నోడల్ అధికారిగా డాక్టర్ రాజేష్‌ను నియమిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఆర్డీఓ తెలి పారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్ర యించడం నేరమన్నారు. మందుల షాపుల్లో స్టాకును ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారు లకు సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యులు ప్రసన్న భారతి, రవి శం కర్, తదితరులు పాల్గొన్నారు.

దేవీ వైభవం


ఉరవకొండ: సరస్వతీదేవిగా జగదీశ్వరీ మాత


ఉరవకొండ: జగదీశ్వరీ ఆలయంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం

శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని అన్ని ఆలయాల్లో బుధ వారం ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమి చ్చారు.
– సాక్షిబృందం


సరస్వతీ దేవిగా ఉరగాద్రి చౌడేశ్వరి


రాయదుర్గం: సరస్వతీదేవి అలంకరణలో వాసవీమాత


గుమ్మఘట్ట: సరస్వతీదేవిగా భద్రకాళి


రాయదుర్గం: అలంకరణలో కాళికాంబదేవి


కణేకల్లు: సరస్వతీదేవిగా కనకదుర్గ


కళ్యాణదుర్గం: సరస్వతీ దేవిగా వాసవీమాత

బాల్య వివాహాలు అరికడదాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర

కళ్యాణదుర్గం: బాల్య వివాహాలను అరికట్టి బాలికల భవిష్యత్తుకు బాటలు వేద్దామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పిలుపునిచ్చారు. ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం మహిళా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల్య వివాహాల నివారణ, కమిటీలపై అవగాహన కార్య క్రమానికి అసిస్టెంట్ కలెక్టర్, ఇన్‌చార్జ్ ఆర్డీఓ వినూత్నతో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, డీఎస్పీ రవిబాబు, సీడీపీ ఓలు లక్ష్మీప్రసన్న, వనజా అక్కమ్మ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మంజునాథ్, చైల్డ్ లైన్ కో ఆర్డి నేటర్ కృష్ణమాచారి, ఐదు మండలాల సూపర్‌వై జర్లు, వీఆర్వోలు, మెడికల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంరక్షణ కార్యదర్శులతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ ప్రారంభం

డీఎస్పీ కార్యాలయం ఎదురుగా అన్న క్యాంటీన్‌ను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు బుధవారం ప్రారంభించారు. కార్యక్ర మంలో అసిస్టెంట్ కలెక్టర్, ఇన్‌చార్జ్ ఆర్డీఓ వినూత్న, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన


మాట్లాడుతున్న ఎంపీడీఓ కుళ్లాయి స్వామి

కూడేరు: పంచాయతీ రాజ్ చట్టంపై వార్డు సభ్యులు, ఉప సర్పంచులు అవగాహన కలిగి ఉండాలని ఎం పీడీఓ కుళ్లాయి స్వామి సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ రాజ్ చట్టంపై ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు రెండు రోజులు పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గ్రామ సభల నిర్వాహణ, గ్రామ సభల్లో తీర్మానాలు, వీధిలైట్లు ఏర్పాటు, పంచా యతీల్లో సాధారణ కనీస పరిపాలన విధానం నిబం ధనలపై వివరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ రాధా కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: పంచాయతీలను అభివృద్ధి పథంలో నడి పించాలని ఈఓఆర్డీ దామోదర్ రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీల్లో సాధారణ కనీస పరిపాలన విధానం- ఏపీపీఆర్ చట్టం-1994 నిబంధనలు తదితర అంశా లపై ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు శిక్షణ తరగ తులు ఏర్పాటు చేశారు. పంచాయతిల్లో జరిగే అభివృ ద్ధి కార్యక్రమాల్లో వార్డు సభ్యులు భాగస్వాములై ప్రజ లకు సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని తెలిపారు.

ఆర్‌ఎస్‌కే వద్ద రైతుల ఆందోళన

కణేకల్లు: మండలంలోని సొల్లాపురం ఆర్‌ఎస్‌కే (రైతు సేవా కేంద్రం) వద్ద బుధవారం పప్పు శనగ రిజిస్ట్రే షన్ల ప్రక్రియ సమయంలో హైడ్రామా చోటుచేసుకుం ది. మండలానికి జిల్లా అధికారులు అరకొరగా శనగ విత్తనాలు కేటాయిచారు. 4 వేల క్వింటాళ్ల పప్పుశనగ కేటాయించగా టార్గెట్‌కు మించి రిజిస్ట్రేషన్లు జరి గాయి. ఈ నేపథ్యంలో సొల్లాపురం రైతు సేవా కేం ద్రంలో సిబ్బంది బుధవారం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించారు. వాస్తవానికి చాలా మంది రైతులు విత్తనాల కోసం రిజిస్ట్రేషన్లు చేసుకోవడంతో టార్గెట్ ఎప్పుడో పూర్తయింది. ఈ విషయం బయట చెప్పు కోలేని సిబ్బంది రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నత్తనడకన కొన సాగిస్తూ వచ్చారు. దీంతో రిజిస్ట్రేషన్ల కోసం అప్పటి వరకు వేచి ఉన్న 50 మంది రైతులు అక్కడున్న ఎంపీ ఈఓ రవిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తేనే ఇక్కడి నుంచి పంపిస్తామని లేకుంటే పం పే ప్రసక్తే లేదన్నారు. ఈ విషయాన్ని ఎంపీఈఓ వ్యవ సాయధికారి శ్రవణ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన రైతు లతో ఫోనులో మాట్లాడి నచ్చెప్పారు. విత్తనాలు కోసం ఇంకా 200 మందికి పైగా రైతులు వేచి ఉన్నారు.

ట్రాక్టర్ బోల్తా

బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ క్రాస్ వద్ద నల్లబండల లోడింగ్ ట్రాక్టర్ బోల్తా పడింది. వివరాల్లోకెళితే.. తాడిపత్రి నుంచి ట్రాక్ట ర్‌లో నల్లబండలను లోడ్ చేసుకుని దర్గాహొ న్నూరు వైపు వస్తుండగా గోవిందవాడ క్రాస్ వద్ద ఆర్టీసీ బస్సుకు సైడ్ ఇచ్చేందుకు ప్రయత్నించగా అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది. ప్రమాదం లో ఎవరూ గాయపడలేదు. ప్రమాదానికి ఆర్టీసీ డ్రైవరే కారణమని, పోలీసులకు ఫిర్యాదు చేయ నున్నట్లు ట్రాక్టర్ డ్రైవర్ రాముడు తెలిపారు.

రేషన్ షాపుల్లో విజిలెన్స్ తనిఖీలు

బొమ్మనహాళ్: మండలంలోని శ్రీధరగట్ట, గోనేహాళ్ గ్రామాల్లో రేషన్ షాపుల్లో విజిలెన్స్ అధికారులు బుధ వారం తనిఖీ నిర్వహించారు. విజిలెన్స్ సీఐ జమాల్ బాషా , బొమ్మనహాళ్ డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్, వీఆర్వో నరసింహమూర్తి, శ్రీధరగట్ట ,గోనేహాళ్ రేషన్ షాపులను తనిఖీ చేశారు. ఒక్కో రేషన్‌షాపులో రెండు క్వింటాళ్ల బియ్యం తక్కువ ఉన్నట్లు గుర్తించారు. అలాగే జొన్నలు 1.50 క్వింటాళ్లు, అర్థ కిలో చక్కెర 230 ప్యాకెట్లు ఎక్కువగా ఉన్నట్లు, జొన్నకు, చెక్కరకు తేడా ఉన్నట్లు గుర్తించారు. కేసు చేశామని అధికారులు వెల్లడించారు.

ఏపీఎంగా లలిత నియామకం



వజ్రకరూరు: డీఆర్‌డీఏ వెలుగు ఏపీఎంగా ఎస్.లలిత బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఏపీఎం గుణశ్యాం గుంత కల్లు మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఏపీఎం మాట్లాడుతూ.. మహిళా సంఘాలను బలోపేతం చేస్తామని తెలిపారు. అనంతరం వెలుగు సీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు.

సంక్షిప్త సమాచారం

వజ్రకరూరు ఎంపీడీఓగా రవిప్రసాద్

వజ్రకరూరు: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బీవీ.రవి ప్రసాద్‌ను నియమిస్తూ జెడ్పీ సీఈఓ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వజ్రకరూరు ఎంపీడీఓగా పని చేస్తున్న విజయలలిత కర్నూలు జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఉరవకొండ ఎంపీడీఓగా విధులు నిర్వహి స్తున్న బీవీ.రవిప్రసాద్‌కు వజ్రకరూరు ఎంపీడీఓగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

గర్భిణులకు అన్నదానం

గుమ్మఘట్ట: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రతినెలా చికిత్స కోసం వచ్చిన గర్భిణులకు ఆర్ఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నుంచి నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు బాలాజీనాయక్, సందేశ్‌కుమార్, సీహెచ్ఓ మురళీధర్ , ఆర్ ఎంపీ అసోషియేషన్ అధ్యక్షుడు చిరంజీవి, కార్యదర్శి అంజి, ఖాజాహుస్సేన్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పనులు పక్కాగా చేపట్టాలి


మస్టర్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ కుళ్లాయి స్వామి

కూడేరు: ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా పర్యవేక్షించాలని ఏపీఓ తులసీ ప్రసాద్‌ను ఎంపీడీఓ కుళ్లాయి స్వామి ఆదేశించారు. బుధవారం ధర్మవరం కుడికాలువలో చేపడుతున్న చెట్ల తొలగింపు, పూడికతీత పనులను తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా కూలీల హాజరుకు సంబంధించిన మస్టర్‌ను పరిశీ లించారు. తప్పులు లేకుండా మస్టర్ నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. నిబంధనల మేరకు పనులు నాణ్యతగా చేపడితే కూలి గిట్టుబాటు అవుతుందన్నారు. ఏపీఓ తులసీ ప్రసాద్, టెక్నికల్ తదితరులు పాల్గొన్నారు.

క్లస్టర్ కో-ఆర్డినేటర్ల నియామకం

వజ్రకరూరు: మండలంలోని వెలుగు కార్యాలయానికి ఐదుగురు క్లస్టర్ కో-ఆర్డినేటర్లు (సీసీ)లను నియమించి నట్లు వెలుగు ఏపీఎం ఎస్.లలిత తెలిపారు. బుధవారం వెలుగు కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఇక్కడ పని చేస్తున్న క్లస్టర్ కో-ఆర్డినేటర్లు గుంతకల్లు మం డలానికి బదిలీ అయినట్లు పేర్కొన్నారు. వజ్రకరూరు క్లస్టర్ సీసీగా వెంకటేశులు, కొనకొండ్ల క్లస్టర్ సీసీగా యోశోబు, రాగులపాడు క్లస్టర్ సీసీగా రామాంజినమ్మ, చాబాల క్లస్టర్ సీసీగా నారాయణ స్వామి నియమితులై నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఎఫ్‌పీఓ (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్)క్లస్టర్ సీసీగా అనిత నియామకం అయినట్లు పేర్కొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం

గుమ్మఘట్ట: గ్రామంలో సహజవనరులను సద్వినియోగం చేసుకుని తద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని ఎంపీడీఓ రామకృష్ణ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భవాని అధ్యక్షతన రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్‌జీఎస్‌ఏ) కార్యాచరణ ప్రణాళిక 2024-25, సాధరణ కనీస పరిపాలన విధానం పై ఉప సర్పంచులు, ప్రతి పంచాయతీలో ఇద్దరు వార్డు మెంబర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు.

అన్న క్యాంటీన్లకు పార్టీ రంగులా?

కళ్యాణదుర్గం రూరల్: ప్రజా ధనంతో నిర్వహించే అన్న క్యాంటీన్లకు టీడీపీ రంగులు ఎలా వేస్తారని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సంజీవప్ప మండిపడ్డారు. బుధ వారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు కళ్యాణదుర్గంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ సమీపాన ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లో పేదల ఆకలి తీర్చడానికి రూ.5కే భోజనం అందించడం మంచిదేనన్నారు. గతంలో ప్రభుత్వ భవనా లకు అధికార పార్టీ రంగులు వేయడాన్ని సవాల్ చేస్తూ అప్పటి ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ కోర్టుకెళ్లి అడ్డుకుంద న్నారు. ఇప్పుడు అధికారంలోకి రాగానే క్యాంటీన్‌కు టీడీపీ రంగులు వేయడం సరికాదన్నారు. నీతులు చెప్పడం కాదు.. పాటించి చూపాలని హితవు పలికారు.